## టాప్ న్యూస్

### ఇండియా, పాక్ యుద్ధం



- వాళ్లు చనిపోతారంటూ వేణుస్వామి సంచలన జోస్యం
- సోషల్ మీడియాలో వీడియో వైరల్

02

### దశాబ్దాల బాధకు ఇది సమాధానం


- జాన్వీ కపూర్
- జమ్మూ దాడి దృశ్యాలు చూసి దిగ్భ్రాంతి చెందానన్న జాన్వీ
- భారత్ ది దుందుడుకు చర్య కాదని వ్యాఖ్య

02

### మోడీజీ పాకిస్తాన్‌ని లేపేయండి


- మ్యాప్ లో లేకుండా ముక్కలు ముక్కలు చేయండి
- మాజీమంత్రి మల్లారెడ్డి హాట్ కామెంట్స్

02


ANN తెలుగు

Follow: @ANNTELUGU

11-05-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 159 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## అందమైన భామలు.. లేత మెరుపు తీగలు!

### ఘనంగా ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు

- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి
- 'జయ జయహే తెలంగాణ' గీతాలాపనతో పోటీలు మొదలు
- అలరించిన సంస్కృతి కార్యక్రమాలు
- ఆకట్టుకున్న ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన
- ఒకేసారి ర్యాంపు పైకి వచ్చిన 110 దేశాల కంటెస్టెంట్స్
- మూడు వారాల పాటు మిస్ వరల్డ్ కార్యక్రమాలు

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. అందె శ్రీ రచించిన జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యాయి. మిగతా 3లో

# పాక్ ద్రోహబుద్ధి

## సీజ్ ఫైర్‌కు బ్రేక్..

### కాల్పులకు తెగబడ్డ పాకిస్థాన్ ట్రంపరికం బేఖాతర్

### వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యం


- అమెరికా పెద్దరికాన్ని కేంద్రం అంగీకరించడంపై విస్తుపోయిన దేశం
- కాల్పుల విరమణకు స్వాగతం.. కానీ ఏం సాధించారని?
- మోదీ సర్కార్ పై ప్రశ్నల వర్షం
- పాకిస్థాన్ దొంగబుద్ధితో పరిస్థితికి మొదటికి రావడంపై విస్మయం
- పీవోకే స్వాధీనం చేసుకునేవరకు పోరు కొనసాగాలని కోరుకుంటున్న భారతీయులు

యుద్ధం ఎందుకు మొదలయింది.. ఎందుకు ఆగింది? దేశమంతా ఒక్కతాటిమీదకు వచ్చింది.. ఆక్రమిత కశ్మీర్ విశాల భారతంలో కలుస్తుందన్న ఆశ వటవృక్షంగా మారిన వేళ.. ఒక్కసారిగా కాల్పుల విరమణ ప్రకటన దేశ ప్రజలను నిరుత్సాహపరిచింది. భారతసైన్యం వీరోచితంగా పోరాడుతున్న వేళ.. ఈసారి పీవోకే పక్కా అని భావిస్తుంటే ట్రంప్ పెద్దరికం ఏంటి? అమెరికా మాట మనం ఎందుకు వినాలి? అనే చర్చలు దేశవ్యాప్తంగా మొదలయ్యాయి. అయితే మర్యాద కాపాడుకుంటే అది పాకిస్థాన్ ఎందుకు అవుతుంది? కుక్కబుద్ధి చూపిస్తూ మళ్ళీ భారత్ పై దాడులకు తెగబడింది. శ్రీనగర్ పై డ్రోన్ల దాడి, ఫిరంగుల వర్షంతో ఒక్కసారి ప్రపంచమే షాక్ అయింది. ఫిరంగుల మోతపై జమ్మూ సీఎం ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ టార్గెట్ లుగా దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత్ సైన్యం బలంగా తిప్పికొడుతోంది. భారత్ పై ఎలాంటి ఉగ్రదాడి జరిగినా అది యుద్ధంగానే భావిస్తామని భారత్ ప్రకటించిన కొద్దిసేపటికే పాక్ ఆర్మీనే నేరుగా యుద్ధానికి కాలు దువ్వడంతో కేంద్రం ఏ చర్య తీసుకుంటుందనేది భారత ప్రజలు చూస్తున్నారు. మోదీజీ పాకిస్థాన్ ను ప్రపంచపటంలో లేకుండా లేపేయండి అంటూ ప్రజాప్రతినిధులే డిమాండ్లు చేస్తున్నారు. - మహా నెట్ వర్క్





02



### ఈసారి ముందుగానే రుతుపవనాలు

- మే 27న కేరళను తాకనున్న రుతుపవనాలు
- సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు: ఐఎండీ

వివరాలు 2లో

### బీజేపీ డర్టీ పాలిటిక్స్ చేస్తోంది

ప్రకాశ్ రాజ్ సంచలన విమర్శలు

వివరాలు 2లో

## యుద్ధ ప్రాతిపదికన సీతారామ ప్రాజెక్టు

### పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తాం

- ప్రస్తుత డిజైన్ మేరకు ముందుకెళ్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- సీతారామ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షా సమావేశం
- హాజరైన మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



02

## భారత భూమి కోసం ప్రాణాలర్పిస్తాం

### ఇస్లాం పేరుతో పాక్ మారణహోమం

02

- అమాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలే
- అమెరికా మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదలు పాకిస్థాన్‌లో ఉన్నారు
- మాటిమాటికి పాక్ మజాక్ చేస్తే. భారత సైన్యం ఊరుకుంటుందా?
- ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హాట్ కామెంట్స్



## గ్రామాభివృద్ధిలో కీలకం కార్యదర్శులే

### గ్రామ స్వరాజ్యానికి అసలైన అర్థం మీరే

- గ్రామాలను పచ్చగా ఉంచే శాస్త్రవేత్తలు కూడా
- పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వల్ల ఇబ్బందులు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నాం: మంత్రి పొన్నం
- పంచాయతీ కార్యదర్శులతో ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కోదండరాం

02

## భూదాన్ భూములు మాయం!

### కంచెనే చేను మేస్తే కాపాడాల్సింది ఎవరు?

- బడా బాబులకు దారదత్తం చేసిన రాజేందర్ రెడ్డిపై చర్యలేవీ?
- ఇందులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల హస్తం కూడా ఉన్నది
- అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- సర్వోదయ మండలి చైర్మన్ ఆర్ శంకర్ నాయక్ కీలక వ్యాఖ్యలు



02

# భూదాన్ భూములు మాయం!

## కంచెనే చేను మేస్తే కాపాడాల్సింది ఎవరు?

- బడా బాబులకు దారదత్తం చేసిన రాజేందర్ రెడ్డిపై చర్యలేవీ?
- ఇందులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల హస్తం కూడా ఉన్నది
- అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- సర్వోదయ మండలి చైర్మన్ ఆర్ శంకర్ నాయక్ కీలక వ్యాఖ్యలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** భూదాన్ భూములపై అక్రమాలకు పాల్పడిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు ముప్పై మంది అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ నాయకులు ఆర్ శంకర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నంలో విలేకరులతో శంకర్ నాయక్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల పరిధిలో పోల్కంపల్లి, నాగన్ పల్లి, రాయపోల్, సీతారాం పేట్ గ్రామాల్లో సర్వే నెంబర్ 39 నుంచి 404 వరకు సుమారు రెండు వందల ఎకరాలు, బొంగులూరు గ్రామంలో సర్వే నెంబర్ 14లో ఐదు ఎకరాలు, సర్వే నెంబర్ 77, 78 లో 12 ఎకరాలు, అలాగే అదే గ్రామం సమీపంలో సర్వే నెంబర్ 67, 68 కూడా భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించాలని ఆరోపించారు. ఆదిభట్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు, 51,02,58 లో నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్లు చేసి ఒక్కొక్క ప్లాటు ముగ్గురికి విక్రయించి లక్షలాది రూపాయలు దోచుకోని దాచ్చుకున్నారని ఆరోపించారు. ఇబ్రహీం పట్నం, శేరిగూడ గ్రామ సమీపంలో సైదాబాద్ కంచె సర్వేనెంబర్ 58 లో 150 ఎకరాలు, వినోబా నగర్ గోశాల ప్రాంతాల్లో మొత్తం సుమారు నాలుగు వందల ఎకరాల భూములను మాజీ భూదాన్ బోర్డు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అవినీతి అక్రమాలకు పాల్పడి అప్పనంగా బడా బాబులకు ధారదత్తం చేశాడని విమర్శించారు. అలాగే యాచారం మండల పనిలోని ఫార్మాసిటి సమీపంలో ఉన్న భూదాన్ భూములను ఇబ్రహీంపట్నం మాజీ ఆర్డీఓ వెంకటాచారి తప్పుడు లబ్ధిదారుల జాబితా పేర్లు నమోదు చేసి కోట్లాది రూపాయలను దండుకొని ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు.

### రాష్ట్రంలో 33 జిల్లాల్లో..

మహేశ్వరం నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో 110 ఎకరాల భూదాన్ భూములపై అప్పటి జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్‌తో పాటు 30 మంది అధికారులపై సీబీఐ, సీఐడీ అధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని సీఎం రేవంత్ రెడ్డికి, సీఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అన్యాక్రాంతమైన భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవడానికి త్వరలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, దేశ ప్రధానిని కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. సమాజంలో కంచెనే చేను మేస్తే కాపలాదారి ఎవరు అనే చందంగా భూదాన్ భూములు కాపాడాల్సిన ఉన్నతాధికారులే అక్రమంగా కబ్జా చేసి బంధువుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో భూదాన్ భూములను పరిరక్షించడంలో భూదాన్ బోర్డును త్వరలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో 33 జిల్లాల్లో సుమారు 1 లక్ష 29 వేల ఎకరాల భూదాన్ భూములు బడాబాబుల ఆధీనంలో ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే భూములను స్వాధీనం చేసుకుని తిరిగి నిరుపేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# యుద్ధ ప్రాతిపదికన సీతారామ ప్రాజెక్టు

- పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తాం
- ప్రస్తుత డిజైన్ మేరకు ముందుకెళ్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- సీతారామ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షా సమావేశం
- హాజరైన మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



**హైదరాబాద్, మహా:** సీతమ్మ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందించామని, పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ సాగర్ ఆనకట్టను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కాలనీ జల సౌధలో ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ సాగర్ బ్యారేజీ, సీతారామ ప్రాజెక్టు పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అనుమతులు, పనుల పురోగతి, భూసేకరణ, సంబంధిత అంశాలపై ఇంజనీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కూడా హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన తరహాలో ఇల్లందు మీదుగా నీరు ఇస్తే జిల్లా మొత్తానికి ప్రయోజనకరంగా ఉంటుందని నర్సయ్య కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సమస్యలు ఉంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ప్రస్తుత డిజైన్ ప్రకారం ముందుకెళ్లాలని, అవసరమైన చోట లింక్ కెనాల్ తో పనులు చేపట్టవచ్చని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ కృషితో నీటి కేటాయింపులు జరిగాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# భారత భూమి కోసం ప్రాణాలర్పిస్తాం

## ఇస్లాం పేరుతో పాక్ మారణహోమం

అమాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలే

అమెరికా మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదలు పాకిస్థాన్‌లో ఉన్నారు

మాటిమాటికి పాక్ మజాక్ చేస్తే. భారత సైన్యం ఊరుకుంటుందా?

ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ హాట్ కామెంట్స్



**హైదరాబాద్, మహా:** ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహాల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన కామెంట్స్ చేశారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు.

**తుదిశ్వాస వరకూ..**

'భారత్‌లో 230 మిలియన్లలకుపైగా ముస్లింలు ఉన్నారనే సత్యాన్ని పాకిస్థాన్ మర్చిపోతోంది.. మా పూర్వీకులు 'రెండు దేశాల సిద్ధాంతం'ను తిప్పికొట్టారు. మేము జిన్నా ప్రతిపాదించిన 'రెండు దేశాల సిద్ధాంతాన్ని' ద్వేషించాం.. తిరస్కరించాం.. మేము భారత్‌ను మా దేశంగా అంగీకరించాం.. ఇక్కడే ఉండాలని తుదిశ్వాస వరకు కొనసాగుతాం. పాకిస్థాన్ మత ప్రాతిపదికన భారతదేశాన్ని చీల్చాలని చూస్తోంది. భారతీయ ముస్లింలు, హిందువులు, ఇతర సముదాయాల మధ్య విచ్చిన్నాన్ని కలిగించాలని ప్రయత్నిస్తోంది. పాకిస్థాన్, అఫ్గనిస్థాన్ సరిహద్దు పోస్టులపై ఎందుకు బాంబుల దాడులు చేస్తోంది? ఇరాన్ సరిహద్దు వద్ద ఎందుకు బాంబులు వేస్తోంది? అఫ్గన్లు, ఇరానీయులు ముస్లింలే కదా? పాక్ ప్రభుత్వ విధానం ఇదే ఇస్లాం ముసుగులో తన నేరచర్యలను, ఉగ్రవాద ప్రోత్సాహాన్ని దాచే ప్రయత్నం మాత్రమే. గత 75 సంవత్సరాలుగా పాకిస్థాన్ భారత్‌పై చేసే కార్యకలాపాలన్నీ ఇదే నాటకం చుట్టూ తిరుగుతున్నాయి'' అని పాకిస్థాన్‌పై ఓ రేంజ్‌లో ఒవైసీ దుమ్మెత్తిపోశారు.



# పాక్ ప్రధానిని లెక్కచేయని ఆర్మీ చీఫ్?

## ఒప్పందానికి తూట్లు పొడిచింది అతడే

**మహా:** కాల్పుల విరమణ జరిగిన తర్వాత ఒప్పందం ప్రకారం ఎవరూ దాడులు చేసుకోకూడదు. కానీ పాకిస్తాన్ మాత్రం ఎదురుదాడి చేసింది. దీని వెనుక.. పెద్ద కుట్ర జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ అలాగే ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ మధ్య బేధాభిప్రాయాలు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పాకిస్తాన్ అక్కడి ప్రధాని ఆదేశాలు పట్టించుకోకుండా చేసి.. ఇండియా పై దాడి చేసినట్లు తెలుస్తోంది. ఇండియాతో కాల్పుల విరమణ ఒప్పందం ఆర్మీ చీఫ్ మునీర్ కు అస్సలు ఇష్టం లేదట. అందుకే పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశాడని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే.. ఇండియా పైకి డ్రోన్లను వదిలినట్లు సమాచారం. అంటే పాకిస్తాన్ దేశంలో అంతర్యుద్ధం మొదలైందని చర్చ జరుగుతోంది. ఇండియా పైకి వచ్చిన డ్రోన్లను.. క్షణంలోనే ఇండియన్ ఆర్మీ భూస్థాపితం చేసింది. ప్రస్తుతం సరిహద్దుల్లో కాల్పులు జరగడంలేదని అధికారికంగా ప్రకటించింది ఇండియన్ ఆర్మీ. అయితే గుజరాత్ సహా పలు చోట్ల బ్లాక్ అవుట్ ప్రకటించారు.

# ఈసారి ముందుగానే రుతుపవనాలు

## మే 27న కేరళను తాకనున్న రుతుపవనాలు

## సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు: ఐఎండీ



**ఢిల్లీ:** ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జూలై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబర్ 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1 నాటికి కేరళలో ప్రవేశించి జూలై 8 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తాయి. ఇది సెప్టెంబర్ 17న వాయువ్య భారతదేశం నుండి వెనక్కి తగ్గడం ప్రారంభిస్తుంది. అక్టోబర్ 15 నాటికి పూర్తిగా తిరిగి వెళుతుంది. 2025 రుతుపవనాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది.

**వర్షపాతమే ప్రధాన ఆధారం..**

గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52 శాతం నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40 శాతం దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.



# మోడీజీ పాకిస్తాన్‌ని లేపేయండి

- మ్యాప్ లో లేకుండా ముక్కలు ముక్కలు చేయండి
- మాజీమంత్రి మల్లారెడ్డి హాట్ కామెంట్స్

**మహా:** పాకిస్తాన్ పై మాజీ మంత్రి, గులాబీ పార్టీ ఎమ్మెల్యే మల్లారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఇండియాతో పెట్టుకున్న పాకిస్తాన్ ను ప్రపంచ మ్యాప్ నుంచి లేపాయాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుత్బుల్లాపూర్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ లో ఆపరేషన్ సిందూర్ లో దేశ సైనికులకు సంఘీభావంగా కార్యక్రమం జరిగింది. ఇందులో మాజీ మంత్రి హరీష్ రావు , వివేకానంద, మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడారు. పాకిస్తాన్‌తో ఇప్పటికీ బాధలు పడుతూనే ఉన్నాం... ఉగ్రవాదులను వాళ్లు పోషిస్తున్నారన్నారు. మోడీజీ పాకిస్తాన్‌ని లేపేయండి.. ముక్కలు, ముక్కలు చేసి పాకిస్తాన్‌ని మ్యాప్‌లో లేకుండా చేయండి అంటూ కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పూర్తిగా నాశనం చేయండని డిమాండ్ చేశారు. ఇలాంటి ఉద్రిక్తతల టైంలో.. దేశం కోసం ఎలాంటి త్యాగానికి అయినా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. సరిహద్దులో పోరాటం చేయకపోవచ్చు.. కానీ సైనికుల కోసం రక్తదానానికి సిద్ధపడాలని మల్లారెడ్డి పిలుపునిచ్చారు.

# దశాబ్దాల బాధకు ఇది సమాధానం: జాన్వీ కపూర్

## జమ్మూ దాడి దృశ్యాలు చూసి దిగ్భ్రాంతి చెందానన్న జాన్వీ


### భారత్ ది దుందుడుకు చర్య కాదని వ్యాఖ్య




**మహా:** ఇటీవల జమ్మూలో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటన దృశ్యాలు తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ పేర్కొన్నారు. భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో, గురువారం పాకిస్థాన్ జరిపిన డ్రోన్ దాడులు తనను తీవ్రంగా కలచివేశాయని ఆమె తెలిపారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని పంచుకున్నారు. "ఇప్పటివరకు నేనెప్పుడూ అనుభవించని తీవ్ర ఆందోళన ఇది. గతంలో విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతియుతంగా ఉండాలని కోరుకునేవాళ్లం. కానీ, ఇప్పుడు అదే దుస్థితి మన దేశానికి వచ్చింది. భారత్ ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వదు. మనది దూకుడు కాదు... దశాబ్దాల తరబడి అనుభవిస్తున్న బాధకు ఇది సమాధానం. మనల్ని, మన భూభాగాన్ని, మన సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు మన సైనికులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనమందరం ఐక్యంగా ఉంటూ వారికి సంపూర్ణ మద్దతు అందించాలి. దాయాది దేశం సాగిస్తున్న అరాచకత్వాన్ని ఇకపై ఉపేక్షించేది లేదని, వారికి తగిన రీతిలో గట్టిగా బదులిస్తామని తెలిసొచ్చేలా చేయాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఘర్షణల వల్ల అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటం తనను తీవ్రంగా బాధిస్తోందని జాన్వీ పేర్కొన్నారు. ఈ హింసాత్మక వాతావరణానికి త్వరలోనే శాశ్వతమైన ముగింపు లభించాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు.

# బీజేపీ డర్టీ పాలిటిక్స్ చేస్తోంది: ప్రకాశ్ రాజ్ సంచలన విమర్శలు

**మహా:** భారతీయ జనతా పార్టీ "డర్టీ పాలిటిక్స్" చేస్తోందని ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన ఉగ్రవాద దాడులను ఉటంకిస్తూ, నరేంద్ర మోదీ ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో సమాధానం ఇస్తోందని బీజేపీ విడుదల చేసిన వీడియోను ఆయన తప్పుబట్టారు. "ఆర్మీ పోరాడుతోంది... ప్రజలు రక్తమోడుతున్నారు... దేశంలోనే అతిపెద్ద పార్టీ మాత్రం డర్టీ పాలిటిక్స్ చేస్తోంది. మీకు సిగ్గుగా లేదా?" అని ప్రకాశ్ రాజ్ బీజేపీని సూటిగా ప్రశ్నించారు. సైనికులు దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతుంటే, బీజేపీ మాత్రం రాజకీయ లబ్ధి కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయన చేసిన ఆరోపణలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. కొందరు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను సమర్థిస్తుండగా, మరికొందరు ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ప్రకాశ్ రాజ్ గతంలో కూడా పలు సందర్భాల్లో బీజేపీ విధానాలను విమర్శించారు.



# ఇండియా, పాక్ యుద్ధం

- వాళ్లు చనిపోతారంటూ వేణుస్వామి సంచలన జోస్యం
- సోషల్ మీడియాలో వీడియో వైరల్

**మహా:** ఇండియా పాకిస్థాన్ యుద్ధం పై వేణుస్వామి సంచలన వీడియో రిలీజ్ చేశారు. భారత్ పాక్ మధ్య యుద్ధం జరుగుతుందని తాను ముందే చెప్పానని పాత వీడియోను షేర్ చేశారు. ఇందులో వేణుస్వామి షాకింగ్ విషయాలు చెప్పారు. యుద్ధం కారణంగా దేశం 80% నాశనం అవుతుందని, ప్రపంచవ్యాప్తంగా పెద్ద నాయకులు, నటులు మరణిస్తారని జోస్యం చెప్పారు. ఈ యుద్ధంలో పాక్ ప్రధాని కూడా చనిపోయే అవకాశం ఉందని అన్నారు. అంతేకాదు ప్రధాని నరేంద్ర మోదీకి దోషం ఉందని చెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది.

# గ్రామాభివృద్ధిలో కీలకం కార్యదర్శులే

## గ్రామ స్వరాజ్యానికి అసలైన అర్థం మీరే

### గ్రామాలను పచ్చగా ఉంచే శాస్త్రవేత్తలు కూడా..

పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వల్ల ఇబ్బందులు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉన్నాం: మంత్రి పొన్నం

పంచాయతీ కార్యదర్శులతో ఆత్మీయ సమ్మేళనం

పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కోదండరాం




**హైదరాబాద్, మహా:** గత ప్రభుత్వం వీఆర్వో, వీవోల వ్యవస్థను ఏకపక్షంగా రద్దు చేసిందని మంత్రి సీతక్క విమర్శించారు. దీంతో మీపై పని ఒత్తిడి పెరిగిందని, ఆ పని భారాన్ని తగ్గించేందుకు గ్రామాల్లో పాలన అధికారులను తాము నియమిస్తున్నామని వెల్లడించారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర అని అభిప్రాయపడ్డారు. సరిహద్దుల్లో సైనికులు ఎలాగో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అలాగే ఉంటారని కొనియాడారు. తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనాన్ని పెద్ద అంబారిపేటలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదివాసి బిడ్డకు పంచాయతీరాజ్ శాఖను కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి తనకు అప్పగించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాను గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నానన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశానుసారం కులగణన చేపట్టామని, అందుకే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయన్నారు. అలాగే అప్పాయింట్మెంట్ డే తో పాటు, మీ నాలుగేళ్ల సర్వీసును పరిగణలోకి తీసుకునే అంశం, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించడంతో పాటు ఇతర అంశాలపై త్వరలో పంచాయతీ కార్యదర్శుల సంఘాలతో సమావేశం అవుతామని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి, డైరెక్టర్‌తో ఈనెల 25లోపు సమావేశాన్ని ఏర్పాటు చేసి న్యాయపరమైన చిక్కుముడులేని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

**తప్పకుండా పరిష్కరిస్తాం..**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ముందుంటుందని మంత్రి సీతక్క చెప్పారు. పంచాయతీ కార్యదర్శులను శిక్షించే విధానాన్ని సమీక్షించి పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ స్వరాజ్యానికి అసలైన అర్థం మీరేనన్నారు. గ్రామాలను పచ్చగా పరిశుభ్రంగా ఉంచే శాస్త్రవేత్తలు మీరే అంటూ సూచించారు. ఏదైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకు రావాలని, దాన్ని తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీరు ఒత్తిడికిలోనై ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అనవసరమైన ఆందోళనలు అవసరం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో మీ అందరి పాత్రను మర్చిపోలేవని కొనియాడారు. మీ అందరి ఆశీర్వాదం మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, హామీలు నెరవేర్చే బాధ్యత మాది అని ప్రకటించారు. గత 10 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం జరిదని, అందుకే మీ సమస్యల పరిష్కారంలో కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేటంలో పంచాయతీ కార్యదర్శి కీలకపాత్ర అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వారధులు అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.



# అందమైన భామలు.. లేత మెరుపు తీగలు!



## ఘనంగా ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీలు

- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి
- 'జయ జయహే తెలంగాణ' గీతాలాపనతో పోటీలు మొదలు
- అలరించిన సంస్కృతి కార్యక్రమాలు..
- ఆకట్టుకున్న ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన
- ఒకేసారి ర్యాంపు పైకి వచ్చిన 110 దేశాల కంటెస్టెంట్స్
- మూడు వారాల పాటు మిస్ వరల్డ్ కార్యక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మిస్ వరల్డ్ 2025 ప్రారంభం కార్యక్రమాలు నిర్వహించారు. 250 మంది కళాకారులతో కన్నుల పండుగగా నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. 110 దేశాలకు చెందిన పోటీదారులు పాల్గొన్నారు. వేదికపై వాక్ నిర్వహించారు. తమ దేశీయ ఆహార్యంతో పాటు తమ దేశాల సంస్కృతి, సాంప్రదాయ వేషధారణలతో ఆఫ్రికన్ దేశాలకు చెందిన 22 దేశాల కాంటెస్టర్లు అలరించారు. లాటిన్ అమెరికా దేశాల కాంటెస్టర్లు సైతం ఆయా దేశాల సంస్కృతి, సాంప్రదాయ వేష ధారణలతో ఆకట్టుకున్నారు. కరేబియన్ లాటిన్ అమెరికాతో పోటీదారులు అలరించారు. మొదట అర్జెంటీనా కాంటెస్టెంట్ ర్యాంప్ పైకి వచ్చి వాక్ చేశారు. గుస్సాడీ, కొమ్ము కోయ కళాకారుల ప్రదర్శన విదేశీ అతిథులను ఆకర్షించింది. రెండవ రౌండ్ కంటెస్టెంట్స్ ఆఫ్రికా ఖండం నుంచి అంగోలా తో మొదలైంది. ప్రదర్శన దేశీయ ముఖ్యంగా తెలంగాణ సంప్రదాయ సాంస్కృతిక కళలు, పోటీదారుల పాశ్చాత్య కళల మేళవింపుగా సాగింది. లంబాడా కళాకారులు డప్పు నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రపంచంలోనే ఒకటైన పురాతన కళగా నిర్వాహకులు ప్రకటించారు. అతిథులు, ఆహుతులు కరతాళ ధ్వనులు చేశారు. ఆ తర్వాత జరిగిన ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది.

### ఒకేసారి ర్యాంపుపైకి..

జాతీయ జెండాను చేతబూనిన కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారు. చివరి రౌండ్ కంటెస్టెంట్స్ ఆసియా ఓషియానియా నుంచి ర్యాంపు పైకి వచ్చారు. మొత్తం 22 దేశాలు నుంచి ప్రాతినిధ్యం వహించాయి. వారి సంస్కృతి సాంప్రదాయాలను తమదైన శైలిలో ప్రదర్శించారు. మిస్ ఇండియా నందిని గుప్తా వేదికపైకి వచ్చినపుడు కరతాళ ధ్వనులతో స్టేడియం మారుమోగింది. ఒక్కసారిగా జోష్ నింపింది. అదే విధంగా చీర కట్టుతో ర్యాంపు పైకి వచ్చిన మిస్ నేపాలి అందరినీ ఆకర్షించింది. కంటెస్టెంట్స్ లో అందరికంటే చివరగా ర్యాంప్ పైకి వచ్చిన మిస్ వియత్నాం తనదైన డాన్స్ తో అందరినీ ఆకట్టుకుంది. తమ తమ జాతీయ జెండాలు చేతపట్టి ఒకేసారి ర్యాంపు పైకి వచ్చిన 110 దేశాలకు చెందిన ప్రతినిధులు వచ్చారు. దీంతో చూపరులకు దేవలోకం నుంచి తారలు దిగివచ్చినట్లు కనువిందు చేశారు. మూడు రంగుల జెండాతో చివరగా వారితో మిస్ ఇండియా నందిని గుప్తా జత చేరారు. ఆకట్టుకున్నారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు వారి ధైర్య సాహసాలకు నిర్వాహకులు సెల్యూట్ చేశారు. చివరలో మిస్ వరల్డ్ 2024 విజేత క్రిస్టినా పిస్కోవా గీతాలాపన చేయగా అన్ని దేశాల ప్రతినిధులు గొంతు కలిపారు. జాతీయ గీతం ఆలాపన చేశారు. మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం అయినట్లు సీఎం రేవంత్ రెడ్డి, మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లే ప్రకటించారు. ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ అంటే ఒక్క అందమే కాదు, ప్రతిభ, ఆత్మ విశ్వానికి ప్రతీక అని చెప్పారు. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటు పడతాయని నిర్వాహకులు ప్రకటించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



### మే 31న హైటెక్స్ వేదికగా ఫైనల్

మే 31న హైటెక్స్ వేదికగా మిస్ వరల్డ్ 2025 ఫైనల్ పోటీ నిర్వహించనున్నారు. తెలంగాణ సాంస్కృతిక, సంప్రదాయాల మేళవింపుగా మూడు వారాల పాటు మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరగనున్నాయి. మిస్ వరల్డ్-2025 కంటెస్టెంట్స్ వరంగల్, పోచంపల్లి, బుద్ధవనం, యాదగిరిగుట్ట, మహబూబ్‌నగర్ ప్రాంతాల సాంస్కృతిక, చారిత్రాత్మక ప్రాంతాలను సందర్శించనున్నారు. ఈ నెల 13న చార్మినార్, లాడ్ బజార్ వద్ద హెరిటేజ్ వాక్ లో సుందరీమణులు పాల్గొంటారు.


### కట్టుదిట్టమైన భద్రత

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా మధ్య హైదరాబాద్ లో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా "తెలంగాణ జరూర్ ఆనా" నినాదంతో నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రారంభోత్సవాన్ని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు. దాదాపు 120 దేశాల ప్రతినిధులు ఇప్పటికే నగరానికి చేరుకుని రిహార్సల్స్ పూర్తి చేశారు. భారత్ నుంచి నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.









ROBOTICS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM

WWW.ROBOTICSTECHNO.COM

# URGENT JOB OPENINGS FOR HUMAN RESOURCES (HR) SPECIALISTS

**FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL**

**SALARY** : **RS. 14,000/- PER MONTH**
**VERY LIMITED HOSTEL VACANCIES**

**QUALIFICATION** : **BACHELORS**

**EXPERIENCE** : **FRESHERS**

- FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
- FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
- SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
- HR SPECIAL INCENTIVES & BONUSES
- FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
- WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
- WEEK-OFFS: SATURDAY & SUNDAY
- JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
- EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED



**INDIA BRANCH**
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34

**TEXAS BRANCH**
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE
TEXAS 75116-4605. UNITED STATES

**VERMONT BRANCH**
69 ALLEN ST RUTLAND
VERMONT 05701, UNITED STATES

**OKLAHOMA BRANCH**
322 N 3RD AVE,
DURANT, OKLAHOMA 74701,
UNITED STATES

**NEBRASKA BRANCH**
639 5 LOCUST ST,
GRAND ISLAND
NEBRASKA 68801,
UNITED STATES

**INTERVIEWS TIMINGS**
**11 AM TO 1 PM**

HR RECRUITER
**PHONE**
**95159 79925**

OFFICE PHONE:
**99085 31646, 80196 01108**

**INTERVIEWS ADDRESS**
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

# మోదీ సర్కారుకు కాంగ్రెస్ ప్రతిపాదన

## అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయండి



**ఢిల్లీ, మహా:** భారత్ పాకిస్తాన్ దేశాలు కాల్పుల విరమణకు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మోదీ సర్కారుకి సరికొత్త ప్రతిపాదనలు చేసింది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరింది. దీంతోపాటు ప్రధాని అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతోంది. భారత్, పాకిస్తాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించడంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అఖిల పక్ష సమావేశానికి అధ్యక్షత వహించి రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవాల్సిన అవసరం ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా ఉందని కాంగ్రెస్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో కోరింది. గత 18 రోజుల ఘటనలను చర్చించడానికి ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీ కూడా అయిన కాంగ్రెస్ డిమాండ్ చేసింది. "వాషింగ్టన్ డిసి నుండి అపూర్వమైన స్టేట్ మెంట్ దృష్ట్యా, ప్రధానమంత్రి అఖిల పక్ష సమావేశానికి అధ్యక్షత వహించి రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకోవాల్సిన అవసరం ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా ఉంది" అని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ సెక్రటరీ జైరాం రమేష్ ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. క్రూరమైన పహల్గాం ఉగ్రవాద దాడితో ప్రారంభమైన గత 18 రోజుల ఘటనలు, ఇక మీదట భారత్ ముందుకు సాగే మార్గాన్ని చర్చించడానికి, దేశపు సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశం అవసరం ఇప్పుడు గతంలో కంటే ఎక్కువగా ఉందని రమేష్ అన్నారు. అమెరికా మధ్యవర్తిత్వం వహించిన తర్వాత భారత్, పాకిస్తాన్ "పూర్తి, తక్షణ" కాల్పుల విరమణకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొద్దిసేపటికే కాంగ్రెస్ పార్టీ ఈ సంక్షిప్త ప్రకటన చేసింది. కాగా, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో.. ఇరు దేశాల ప్రధానమంత్రులు, మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇంకా, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌లతో మాట్లాడిన తర్వాత భారత్, పాక్ కాల్పులు ఆపేస్తున్నారంటూ ట్రంప్ ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే.

# మావోల వేటకు విరామం

## ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

- పాక్‌తో యుద్ధంలో పాల్గొనేందుకు సీఆర్‌పీఎఫ్ బలగాలు
- హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని కేంద్రం ఆదేశాలు
- ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు



**మహా:** దేశ సరిహద్దుల్లో నెలకొన్న తాజా పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (సీఆర్పీఎఫ్) బలగాల కదలికల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్ పడింది. ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రె గుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. కర్రె గుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి.

### కగార్ మాత్రం యథావిధిగా..

ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలుబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్ పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల కోసం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' మాత్రం యథావిధిగా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుత బలగాల తరలింపు కేవలం 'ఆపరేషన్ సిందూర్' అవసరాల నిమిత్తం, పాకిస్థాన్ సరిహద్దుల్లో భద్రతను పటిష్టం చేయడం కోసమేనని తెలుస్తోంది. ఈ పరిణామం సరిహద్దు ప్రాంతాల్లో నెలకొన్న తీవ్రతను సూచిస్తోందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ బలగాలు సరిహద్దు ప్రాంతాల్లోనే అప్రమత్తంగా ఉండనున్నాయి.

# భారత్‌పై మళ్లీ దాడులకు తెగబడ్డ పాక్

## రాష్ట్రాల సీఎస్‌లకు హోంశాఖ కీలక ఆదేశాలు

**ఢిల్లీ, మహా:** పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడిచి, భారత సరిహద్దు రాష్ట్రాలపై దాడులకు తెగబడింది. సరిహద్దు రాష్ట్రాలైన జమ్మూ కశ్మీర్ , రాజస్థాన్ , పంజాబ్ , గుజరాత్ పై డ్రోన్లు, ఆర్టిలరి గన్‌లతో దాడికి చేస్తోంది. ఈ దాడులను భారత బలగాలు ధీటుగా ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో కేంద్ర అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల సీఎస్ లతో పాటు ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్రం హోం శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాల్పుల విరమణ నేపథ్యంలో అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేగాక ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ ఉల్లంఘించింది.

# ద్వైపాక్షిక అవగాహనను పాకిస్థాన్ ఉల్లంఘించింది : భారత్

## పాకిస్థాన్‌కు అండగా ఉంటాం- చైనా




**మహా:** శనివారం సాయంత్రమే కాల్పుల విరమణకు భారత్‌పాక్ అంగీకారం కుదుర్చుకోగా, ద్వైపాక్షిక అవగాహనను పాకిస్థాన్ ఉల్లంఘించింది. కొన్ని గంటలకే మళ్లీ డ్రోన్ దాడులకు పాకిస్థాన్ తెగబడింది. పరిస్థితులను కేంద్ర ప్రభుత్వ వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయి. మరోవైపు పాకిస్థాన్ విదేశాంగశాఖా మంత్రికి చైనా విదేశాంగమంత్రి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా పాక్‌కు అండగా ఉంటామని చైనా హామీనిచ్చింది.

# ఏ ఉగ్రదాడి అయినా యుద్ధ చర్యే

## కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం.. త్రివిధ దళాధిపతులతో ప్రధాని మోదీ భేటీ

### పాల్గొన్న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏ ఉగ్రదాడి అయినా యుద్ధ చర్యగా పరిగణించాలని తేల్చి చెప్పింది. దానికి తగినట్లుగా స్పందిస్తామని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రభుత్వం వర్గాలు శనివారం వెల్లడించాయి. భారత్‌పాక్‌ల మధ్య ఉద్రక్తతలు తీవ్ర స్థాయిలో ఉన్న వేళ ఈ పరిణామం జరగడం గమనార్హం. దీంతో భారత్ ఉగ్రవాదంపై మునుపెన్నడూ లేని విధంగా ఉక్కుపాదం మోపనుందని స్పష్టమవుతోంది. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఎన్ఎస్ఏ అజిత్ దోభాల్, సీడీఎస్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని నాలుగు ఎయిర్ బేస్‌లపై భారత్ దాడులు చేసిన నేపథ్యంలో మోదీ నివాసంలో ఈ భేటీ జరిగింది. అంతకుముందు భారత్‌లోని 26 ప్రాంతాలపై పాక్ దాడులకు యత్నించింది. అంతకుముందు, మీడియా సమావేశంలో భారత్‌పై పాక్ చర్యలు తీవ్రంగా, రెచ్చగొట్టే విధంగా కనిపిస్తున్నాయని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు. "దాడుల తీవ్రత ఉన్నప్పటికీ, భారత దళాలు విజయవంతంగా తిప్పికొడుతున్నాయి. అయితే ఉధంపూర్, పఠాన్‌కోట్, ఆదంపూర్, భుజ్, బటిండాలోని వైమానిక స్థావరాల వద్ద కొంత డేమేజ్ జరిగింది. కొంతమంది సిబ్బంది గాయపడ్డారు.



### పాకిస్థాన్ తప్పుడు ప్రకటన..

పంజాబ్‌లోని వైమానిక స్థావరం లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున 1:40 గంటలకు హైస్పీడ్ క్షిపణులను పాయోగించింది. శ్రీనగర్, అవంతిపోరా, ఉధంపూర్‌లోని వైమానిక స్థావరాలలోని ఆసుపత్రులు పాక్ లక్ష్యంగా చేసుకోవడాన్ని ఖండిస్తున్నాం." విక్రమ్ మిస్రీ చెప్పారు. ఇదిలా ఉండగా, కీలకమైన భారత సైనిక, ఆస్తులు, మౌలిక సదుపాయాలను నాశనం చేశామని పాకిస్థాన్ తప్పుడు ప్రకటన చేసింది. పాక్ దురుద్దేశపూరిత తప్పుడు సమాచార ప్రచారాన్ని భారత్ తిరస్కరించింది. అయితే భారత్‌ను నేరుగా ఎదుర్కోలేక పాకిస్థాన్ పనికిమాలిన దారులన్నీ వెతుకుతోంది. అందులో భాగంగా భారత్ పాక్ ఉద్రిక్తతలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తోంది. అధంపూర్‌లో ఎస్400 వ్యవస్థ, సూరత్‌గఢ్ , సిర్సాలోని వైమానికి స్థావరాలు, నగ్రోటాలోని బ్రహ్మోస్ స్పేస్, డెహ్రాంగ్యారి, చండీగఢ్‌లోని ఆర్టిలరీగన్ స్థావరాలకు నష్టం కలిగినట్లు ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తోందని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ శనివారం ఉదయం మీడియా సమావేశంలోతెలిపారు. భారత్ సైనిక సామర్థ్యాలను తక్కువచేసి చూపడం, ప్రజల్లో భయం కలిగించడానికి వ్యూహంలో భాగంగా పాక్ ఈ తప్పుడు కథనాలు వ్యాప్తి చేస్తోందని, వాటిని భారత్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుందని చెప్పారు.

# నెహ్రూ విగ్రహం నుండి ఎగువ రెడ్డి సంఘం వరకు పూర్తయిన సిసి రోడ్...

## టెంకాయ కొట్టి ప్రారంభించిన జువ్వాడి బ్రదర్స్...

### జువ్వాడి రత్నాకర్ రావు రహదారిగా నామకరణం



**కోరుట్ల, మహా:** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో నెహ్రూ విగ్రహం నుండి ఎగువ రెడ్డి సంఘం వరకు ఈ జీ ఎన్ ఆర్ నిధుల నుండి 40 లక్షల రూపాయల మంజూరు కాగా అట్టి రోడ్డు నిర్మాణం పూర్తి అయింది శనివారం అట్టి రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు లు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఒక కలిసి రోడ్డున ప్రారంభించి అనంతరం అట్టి రోడ్డుకు జువ్వాడి రత్నాకర్ రావు రహదారిగా నామకరణం చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జువ్వాడి శేఖర్ రావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి పలువురు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భద్రత మరింత కట్టుదిట్టం

## అమల్లోకి సిటీ పోలీస్ యాక్ట్

- శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలో డ్రోన్లపై నిషేధం
- బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా పేల్చడం నిలిపివేత
- అనుమానాస్పద వ్యక్తులపై కూడా ఫోకస్: సీపీ సీవీ ఆనంద్



**మహా:** భారత్‌పాక్ యుద్ధం నేపథ్యంలో దేశంలోని రాష్ట్రాలను కేంద్ర హోంశాఖ అప్రమత్తం చేసింది. దీంతో వెంటనే అలర్ట్ అయిన తెలంగాణ సర్కార్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. తాజాగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ అమలులోకి వచ్చినట్లు సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. సెక్షన్ 67 (సీ) కింద తన అధికారాలను ఉపయోగించారు. ప్రజల భద్రత కోసం మిలటరీ కంటోన్మెంట్ ప్రాంతాలలో, చుట్టుపక్కల ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో టపాసులు లేదా బాణసంచా పేల్చడం నిషేధం విధించారు. ప్రస్తుత భద్రతా వాతావరణం దృష్ట్యా, పటాకులు కాల్చినా, పేలుడు లేదా తీవ్రవాద సంబంధిత కార్యకలాపాలని తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని, భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడి కలిగే అవకాశం ఉండడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, సమావేశాలు, కార్యక్రమాల్లో పటాకులు పేల్చడం నిషేధమన్నారు. సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం ఆంక్షలు తక్షణం అమలులోకి వస్తాయని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆంక్షలు కొనసాగుతాయని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. సీపీ సీవీ ఆనంద్ ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తుపై పోలీసులకు సూచనలు ఇస్తున్నారు. ఎలాంటి ఆందోళన వద్దని, భయభ్రాంతులకు గురికావొద్దని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. అలాగే నగరంలో అనుమానాస్పద వ్యక్తులపై కూడా పోలీసులు ఫోకస్ పెట్టినట్లు తెలిసింది.



# సీఎం రేవంత్ ఓ శాడిస్ట్

## ప్రజల జోలికి వస్తే ఖబర్దార్

- రాష్ట్ర ప్రభుత్వానికి తలా తోక లేదు
- ప్రజల జీవితాలతో ఆడుకున్న ఎవరూ బాగుపడ్లే
- ఎంపీ ఈటల రాజేందర్ మండిపాటు

**హైదరాబాద్, మహా:** ఇది తుగ్లక్ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి ఓ తుగ్లక్ అంటూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి తలా తోకలేదని, తెలంగాణలో ఈ సర్కార్ ఇంకా ఎన్నో రోజులు కొనసాగదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలోని పూజిత అపార్ట్మెంట్ నివాసులకు హైడ్రా నోటీసులు ఇవ్వడంతో బాధితులకు భరోసా కల్పించేందుకు ఆయన శనివారం అక్కడికి వెళ్లి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఒక శాడిస్ట్ అని, సైకో అని, అందుకే ప్రజలను ఏడిపిస్తున్నావంటూ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఉందని, గ్రౌండ్ రియాలిటీ ఏంటో సీఎం తెప్పించుకుని మాట్లాడి సమస్యలను పరిష్కరించారన్నారు. ముఖ్యమంత్రికి తెలియకుండా ఏం జరుగుతున్నాయనే అంశాలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికైనా సిస్టంను బాగుచేసుకోవాలని సూచించారు. ప్రజల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల జీవితాలతో ఆడుకున్న ఎవరూ బాగుపడలేదని, నోటీసు ఇచ్చింది ఎమ్మార్వో అని, తాను కలెక్టర్‌కు ఫోన్ చేస్తే తనకు తెలియదని చెప్పడమేంటని ఫైరయ్యారు. ప్రజలు అన్ని అనుమతులతో ఇల్లు కట్టుకున్నారని, మరి పర్మిషన్స్ ఇచ్చేటప్పుడు అధికారుల బుద్ధి, జ్ఞానం ఏమైందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు.

# ఉగ్రవాదాన్ని మట్టు పెట్టాల్సిందే

## యుద్ధం పాకిస్తాన్ టెర్రరిజంపైనే...

### రాష్ట్రంలో సుందరి పోటీలు నిర్వహించడం సిగ్గుచేటు

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించడం సిగ్గుచేటని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను అడ్డంపెట్టుకుని వ్యాపారం చేస్తారా? ఇది హీనాతి హీనమైందని పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఏమీ సందేశం ఇవ్వాలకుంటుందని నిలదీశారు. ఈ చర్య దేశ రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టిపోయాయనడానికి నిదర్శనమన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుంభవన్‌లో శనివారం పార్టీ జాతీయకార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషాతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదుల క్యాంపులపై దాడి క్రమంలో పాకిస్తాన్ సామాన్య జనాలకు ఇబ్బందులు కలిగించవద్దని మాత్రమే తాను మాట్లాడానని, తన వ్యాఖ్యలు వక్రీకరించారని, ఇది సరైంది కాదన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో దౌత్యపరంగా ప్రపంచ దేశాలతో మరింత మెరుగైన సంబంధాలను ఏర్పాటు చేసుకుని వాటిని ఏకం చేయాల్సిన అవసరముందన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాది అయిన మాసుద్ అజర్ భారత్ రప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ చైనా మద్దతు ఇస్తుందనేది అపోహ మాత్రమేనని, ఇందుకు సంబంధించి చైనా అధికారికంగా సైతం స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు ఆయన చేశారు. కేంద్రం చేపట్టనున్న కులగణనను సీపీఐ పూర్తిగా స్వాగతిస్తుందని, ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఖచ్చితమైన కాలపరిమితిని నిర్ణయించాలని కోరారు. తద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి కుల గణన ప్రక్రియను పూర్తి చేసి చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారు పోటీ చేసేందుకు అవకాశాన్ని కేంద్రం కల్పించాలని డిమాండ్ చేశారు. యుద్ధ కథనరంగంలో దూసుకుపోతున్న కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మనకు ఆదర్శమన్నారు. కార్పొరేట్ సంస్థలకు అమ్ముడుపోయే ప్రపంచ సుందరి పోటీలు మనకు ఎందుకని, వీరు ఎవరికి ఆదర్శమని, ప్రపంచ సుందరీమణులను పర్యాటక ప్రదేశాల్లో ఊరేగించినంత మాత్రాన ఈ రంగం అభివృద్ధి చెందుతుందా? ప్రశ్నించారు. పర్యాటక ప్రాంతాలకు రవాణా సౌకర్యం, మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా వివిధ ప్రాంతాలకు పర్యాటకులు వచ్చేందుకు వీలు కలుగుతుందని సూచించారు. ఎండల తీవ్రతతో 500లకు పైగా గుడిసెలు తగలబడి నిలువ నీడలేక, తాగేందుకు మంచి నీరు కూడా లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారిని ఆదుకునేందుకు పైసా ఖర్చు చేయని ప్రభుత్వం అందాల పోటీలకు మాత్రం కోట్లాది రూపాయాలను ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు. ఇందు కోసమేనా? ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టింది, పేదలకు ఆదుకోవడానికి కాదా నిలదీశారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మహా ;** వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (12/05/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.



# యుద్ధానికి మేము సైతం

## అత్తాపూర్ హైదర్ గూడ ప్రజల ప్రతిజ్ఞ

**రాజేంద్రనగర్, మహా :** దేశభద్రత కోసం సామాన్య జనం మేము సైతం యుద్ధంలో పాల్గొంటాం అంటూ వీర సైనికులతో ముందుకు కదలడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని అత్తాపూర్ హైదర్ గూడ ప్రజలు రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బస్తీ వాసులతో కలిసి మాధ్యం మధు ఆధ్వర్యంలో శనివారం యుద్ధానికి మేము సైతం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అవసరమైతే యుద్ధానికి మేము సైతం సిద్ధంగా ఉన్నామన్నారు. ఉగ్రవాద ఉన్మాదం తో మానవత్వాన్ని మంటగలుపుతూ సామాన్య పౌరులను టార్గెట్ చేసి చంపుతున్న పాకిస్తాన్ అరాచక సైనిక మూకలను తరిమి కొట్టడానికి తాము ముందుంటామని అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా (హైందవ నగర్) ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా జరిగిన ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆర్మీ ఆగే బడో ... హం తుమారా సాత్ హై కలిసి పోరాడుదాం భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. శత్రు సేనలతో పోరాటం చేస్తూ వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్ సత్య సాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ తో పాటు పలువురికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పౌర సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాహిద్ అహ్మద్‌కు ఉత్తమ ఉర్దూ జర్నలిస్ట్ అవార్డు




**మహా:** హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో 'తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్' ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉత్తమ జర్నలిస్టుగా ఆదిలాబాద్‌కు చెందిన షాహిద్ అహ్మద్ తవక్కల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ షాహిద్ అహ్మద్‌ను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఉర్దూ భాష అభివృద్ధికి చేస్తున్న కృషిని వారు అభినందించారు.


# సైనికుడి కోసం మనమిచ్చే ఒక రక్తం బొట్టు

## దేశానికి మన భక్తిని చాటే ఓ చిహ్నం లాంటిది

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన అభిమానులు

దేశ సైనికుల కోసం స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసిన యువకులు, నాయకులు

రక్తదాతలను మనస్ఫూర్తిగా అభినందించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



**షాద్ నగర,మహా:** మన దేశం కోసం, మనకోసం ప్రాణాలను అడ్డుపెట్టి శత్రుదేశంతో పోరాడుతున్న భారత సైనికులకు మనమందరం అండగా నిలిచే సమయం వచ్చిందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... రక్తదానం దాదాపు 145 మంది ఇవ్వడం జరిగింది. శత్రు దేశమైన పాకిస్తాన్ ప్రభుత్వం కుట్ర పూరితతో, ఐక్యరాజ్యసమితి సైతం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, దేశ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో పాటు భారత సైనికుల ప్రాణాలను తీసుకోవడం అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మన సాయుధ దళాల పోరాటపటిమ తీరుతో దేశ ప్రజలు గర్విస్తున్నారని, ఇదే సమయంలో మనమందరం దేశానికి, దేశ సైనికులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. యుద్ధంలో పోరాడుతూ ఎంతోమంది సైనికులు తీవ్ర గాయాల పాలై, రక్తలేమితో ఇబ్బందులకు గురవుతారని, సైనికులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నా జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో, స్వచ్ఛందంగా వివిధ గ్రామాల యువకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. దాతలు ఇచ్చే రక్తం దేశ సైనికుల కోసం వినియోగించేలా రక్తదాన శిబిర నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఊహించిన దాని కంటే పెద్ద మొత్తంలో తమ రక్తాన్ని దానం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు ముందుకు రావడం అభినందనీయమని, దాతల పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.





# హజ్ యాత్రికులకు వీడ్కోలు పలికిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా :** హజ్ యాత్రికులకు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యాత్రకు వెళ్తున్న ముస్లీం సోదరులను పూలమాలలు నమాజ్ రుమాళ్లతో సత్కరించారు. హజ్ యాత్ర ముస్లీం సమాజంలో ఒక పవిత్రమైన ఘట్టమని అల్లాహ్ పిలుపుతో హజ్ వెళ్తున్న యాత్రీకుల ప్రయాణం సురక్షితంగా, సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు యాత్రికులు తమ కుటుంబ సభ్యులతో కలసి మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, నాయకులు ఎం.ఏ షకీల్, ముజాహిద్దీన్ మొహమ్మద్ రఫీక్, షేక్ ఖలీం, అంజద్ ఖాన్, తోఫిక్, అస్బాత్ ఖాన్, యాత్రికుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

# కరాచీ పేరు తొలగించాలి

## కరాచీ బేకరీ ముందు బీజేపీ నాయకులు ఆందోళన



**రాజేంద్రనగర్, మహా :** పాకిస్తాన్ నగరంలోని కరాచీ పేరుతో వ్యాపారాలు మూసివేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు వంశీ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కరాచీ బేకరీ ముందు శనివారం ఆందోళనలు నిర్వహించారు. కరాచీ పేరును తొలగించి వ్యాపారాన్ని కొనసాగించాలన్నారు. కరాచీ పేరు వింటేనే భారతీయులు అగ్ర ఆవేశాలకు గురవుతున్నారు. భారతీయ పౌరులుగా భారతదేశానికి సంబంధించిన పేరును వినియోగించాలి తప్ప శత్రుదేశం అయిన పాకిస్తాన్ పేరు ఉచ్చరించరాదంటు బేకరీ ముందు నిరసన వ్యక్తం చేశారు. యుద్ధంలో స్థానిక పౌరులతో పాటు స్కూలు ప్రార్థన మందిరాలను టార్గెట్ చేసి డ్రోన్లను క్షిపణులను వదులుతున్నా పాకిస్తాన్. భారతదేశంలో పాకిస్తాన్ పేరు పెట్టి వ్యాపారులు చేయడం విడ్డూరమన్నారు. దేశభక్తిని చాటుకొని శత్రు దేశమైన కరాచీ పేరును తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులను ఎస్సై శ్రీధర్ తన సిబ్బందితో కలిసి సముదాయించి పంపించి వేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రోటోకాల్ కన్వీనర్ ప్రశాంత్, పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు బిజెపి నాయకులు కోలాన్ ప్రదీప్ రెడ్డి, బీజేవైఎం నాయకులు భాస్కర్ రెడ్డి, బాత్కు శ్రీను, రాజు రెడ్డి, డిఎల్ స్వామి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## క్రమశిక్షణ ఉంటేనే వృత్తిలో విజయం


### ఆదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి ప్రభాకరరావు సూచన



**మంచిర్యాల మహా :** దేశంలో, న్యాయవ్యవస్థలో రోజూ అనేక కొత్త చట్టాలు వస్తున్నాయని, వాటి పట్ల న్యాయవాదులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి ప్రభాకరరావు అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. న్యాయవాదులకు కొత్త చట్టాలపై అవగాహన ఉంటేనే వృత్తిలో విజయం సాధించగలుగుతారన్నారు. న్యాయవాదులకు క్రమ శిక్షణ కూడా చాలా ముఖ్యమన్నారు. బెంచ్ అండ్ బార్ రిలేషన్ నేర్చుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లా లోని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి, జాడి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి శైలజ, వేణుగోపాల్ రావు, రమేష్ మక్కడ్, ఎం. శ్రీనివాస్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, కార్యదర్శి మురళి, సీనియర్ న్యాయవాదులు రాజన్న, చిట్ల రమేష్, రాజేష్ గౌడ్, రవీందర్ రావు, రవీందర్, భుజంగరావు, గంగయ్య, వివిధ జిల్లాల నుండి 400 మంది న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకుల సజ్జీవదహనం
- చికిత్స పొందుతూ మరొకరి మృతి
- మృతులందతా ప్రాణస్నేహితులు



**అబ్దుల్లాపూర్ మెట్,మహా:** ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల సజ్జీవదహనం ఒక యువకుడు దవాఖనలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన రంగారెడ్డి జిల్లా గండిచెరువు సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిటీలోని బహదూర్ పూర్ కు చెందిన దీపేష్ అగర్వాల్(23), విజయనగర్ కాలనీకి చెందిన సంచయ్ మల్పని(22), మూసాపేట్ కు చెందిన ప్రియన్స్ మిట్టల్(23) స్నేహితులు వీరంతా వేరు వేరు బిజినెస్ లు చేస్తుంటారు. కాగా శుక్రవారం రాత్రి దీపేష్ కుమార్ కు చెందిన టాటా కర్వ్ కారులో బయటకు వెళ్లిన ఈ ముగ్గురు స్నేహితుల శనివారం తెల్లవారుజామున 4గంటలకు శంషాబాద్ వైపు నుండి ఘట్ కేసర్ వైపు వెళ్తుండగా రోడ్డు పక్కన పార్క్ చేసి ఉన్న బొలెరో మినీ ట్రక్ ను వెనకనుంచి ఓవర్ స్పీడ్ తో ఢీకొట్టింది. దీంతో టాటా కర్వ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రియన్స్ మిట్టల్ ను అటుగా వెళ్లే వాహనదారులు గమనించి బయటకు తీసి దవాఖానకు తరలించగా దీపేష్ అగర్వాల్, సంచయ్ మల్పని కారులోనే సజ్జీవదహనం అయ్యారు. దీపేష్ అగర్వాల్ తండ్రి రితేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు

# భూములు అందజేసిన రైతులకు పరిహారం చెల్లించాలి

## అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్ష.. పాల్గొన్న కుడా చైర్మన్, వైస్ చైర్మన్




**వరంగల్ మహా;** ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో భూముల అందజేసిన రైతులకు నష్ట పరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్స్, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో దామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువు ను ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పైడిపల్లి లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్ దాస్, తహశీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురునానక్ ఇన్స్టిట్యూషన్‌లో దారుణం!

## హాస్టల్ గదిలో ఆత్మహత్యకు పాల్పడ్డ యువతి .. ఇదే ఇన్స్టిట్యూషన్లో గతంలోనూ ఆత్మహత్యలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థిని హాస్టల్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, కురనవెల్లి గ్రామానికి చెందిన అల్లూరి శశిరెడ్డి, ఆయన భార్య ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు. వీరిలో భావన(22) రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలోని గురునానక్ యూనివర్సిటీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది. మరో అమ్మాయి జూబ్లీహిల్స్ లో బీఎస్సీ నర్సింగ్ చదువుతుంది. అయితే ఉన్నట్టుండి భావన శనివారం ఉదయం 10 గంటలకు హాస్టల్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె మృతిపై ఇప్పటి వరకు ఎలాంటి కారణాలు తెలియరాలేదు. భావన మృతిపై హాస్టల్ వార్డన్ పోలీసులకు, ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం (0) ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి రీకి తరలించారు. విద్యార్థిని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది

# ఈవీఎం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**వరంగల్, మహా;** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ కేంద్రంలో వీర జవాన్లకు ఘన నివాళులు

## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

### జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్లకు పార్టీలకతీతంగా ఘన నివాళులు అర్పించారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. భారత్ పాకిస్థాన్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులు మురళి నాయక్, సచిన్ యాదవ్ లకు కడ్తాల్ మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతీయ జెండాలతో పార్టీలకు అతీతంగా భారీ ర్యాలీ నిర్వహించి, సైనికులకు తాము ఉన్నామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా దశరథ నాయక్ మాట్లాడుతూ... వీరమరణం పొందిన మన జవాన్లు పాకిస్తాన్ పై విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. పాకిస్తాన్లో టెర్రరిస్ట్ లు చనిపోతే పాకిస్తాన్ ప్రభుత్వం వాళ్ల సైన్యం ఉగ్రవాదులకు లాంచన ప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల కంటే టెర్రరిస్టులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ క్షమాపణ చెప్పి వెనకడుగు వేయకపోతే భారత్ చేతిలో మట్టి కరవడం ఖాయం అని అన్నారు. పాకిస్తాన్ ని మట్టిలో కలిపేయడానికి భారతదేశ సైనికులు అవసరం లేదని, కేవలం భారతదేశంలో ఉన్న మహిళలే చాలని అన్నారు. భారత మహిళలు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే పేరే ఉండదని తెలిపారు. భారతదేశం ఎవరి జోలికి వెళ్ళదని, తన జోలికి ఎవ్వరు వచ్చిన వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవుల మరణం వృధా కానివ్వమని దానికి ప్రతి కారం కచ్చితంగా భారత సైన్యం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, లోకేష్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, రాందాస్ నాయక్, పాండు నాయక్, మన్యా నాయక్, రెడ్డి నాయక్ రవీందర్ రెడ్డి రామచంద్రయ్య, భగీరథ, వెంకటేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత శక్తి వంతమైన ప్రచార సాధనం సోషల్ మీడియా

## ప్రస్తుతం సోషల్ మీడియాకు యువత అడిక్ట్ అయ్యింది

బిఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా అబద్దాలు ప్రచారం చేస్తోంది

కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలి.. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా కడియం కావ్య



**జనగామ మహా;** అత్యంత వేగంగా సమాచార సేకరణకు సోషల్ మీడియా ఆయుధంగా మారిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , టీపిసిసి సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ**

ప్రస్తుతం వార్త ప్రసార సాధనాలతో అవసరం లేకుండా ప్రపంచంలో ఎక్కడ ఎం జరిగిన సోషల్ మీడియా ద్వారా క్షణాలలో తెలిసిపోతుందని అన్నారు. అందుకే సోషల్ మీడియా అత్యంత శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ప్రస్తుతం యువత సోషల్ మీడియాకు అడిక్ట్ అయిపోయారని అన్నారు. రాజకీయ రంగంలో సైతం సోషల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని వెల్లడించారు. అందుకే కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియాపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆరఎస్ పార్టీ అధికారం కోల్పోయాక సోషల్ మీడియాను ఆయుధంగా మార్చుకొని విదేశాలలో కార్యాలయాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యలనుప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సైతం సోషల్ మీడియా ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అందులో భాగంగానే నేడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే మెదటి సారిగా నిర్వహించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియా వారియర్స్ ను స్థానిక మండల, గ్రామ నాయకులు కలుపుకొని వెళ్లాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. స్థానిక నాయకత్వం వారికీ అండగా నిలవాలని తెలిపారు. సోషల్ మీడియా, యువజన కాంగ్రెస్ విభాగలలో అక్టివ్ గా పని చేసే వారికీ ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే ఎజెండా గా ముందుకు వెళదామని పిలుపునిచ్చారు.

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ**

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం సోషల్ మీడియా సమన్వయకర్తలదే ముఖ్య పాత్ర ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. అంతేకాకుండా ఫేస్ బుక్, ఎక్స్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా మధ్యమాల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడం తో పాటు ప్రతిపక్షాల ద్వారా కలిగిన, కలుగుతున్న కష్టాలను, నష్టాలను వివరించాలన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వరంగల్ మహా;** బీజేపీ సీనియర్ నాయకులు టేకుమట్ల రేణుక, మల్లేష్ యాదవ్ కుమారుడి వివాహం ఇటీవల జరిగిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ టేకుమట్ల లోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో వారి వెంట బిజెపి సీనియర్ నేతలు రత్నం సతీషా, బాకం హరిశంకర్, మాచర్ల దీన్ దయాల్ , మాచర్ల రవీందర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ, పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కార్పొరేటర్

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ ప్రాంత పరిధిలో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన మోరీల ద్వారా స్థానిక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఈ విషయంపై స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి స్పందించి కార్పొరేషన్ నిధులతో ఇటీవల అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులలో భాగంగా పైపులను నిర్మిస్తున్న అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దేశాయిపేట రోడ్ పద్మావతి కాలేజ్ మజీద్ క్రాస్ దగ్గర పెద్ద మోరిలో పూడిక తీత పనులతో పాటు సూర్య బార్ రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పూడికతీత పనులను పరిశీలించారు.

బాస్మతి బియ్యం ధరల పెరుగుదలకు

# యుద్ధం కారణం..?

భారత్‌పాకిస్థాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో బాస్మతి బియ్యం ధరలు పెరుగుతున్నాయని వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తలపై ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్ట్స్ అసోసియేషన్(ఏఐఆర్ఈఏ) స్పందించింది. ఈ వార్తలను పూర్తిగా ఖండించింది. ఇటీవల బాస్మతి బియ్యం ధరలు పెరగడానికి భారతదేశంపాకిస్థాన్ ఉద్రిక్తతలకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. ప్రపంచ డిమాండ్ పెరగడమే ధరలు పెరిగేందుకు కారణమవుతుందని తెలిపింది. ధరల పెరుగుదల మార్కెట్‌పై ఆధారపడి ఉంటుందని పేర్కొంది. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్ నుంచి బలమైన డిమాండ్ నెలకొందని వివరించింది.

**అంతర్జాతీయ డిమాండ్**

బాస్మతి బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో భారీగా డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా మిడిల్‌ఈస్ట్రన్ దేశాల్లో ఈ బియ్యానికి ఆదరణ అధికంగా ఉంటుంది. ఈ ఏడాది ఆ ప్రాంతాల్లో పెరిగిన దిగుమతి డిమాండ్ ధరలపై ఒత్తిడిని పెంచింది. ఇది దేశంలోని బాస్మతి బియ్యం ఎగుమతి ప్రాంతాల్లో ఒక మోస్తరు ధరల పెరుగుదలకు దారితీసింది.

# 24 గంటల్లో 8000 బుకింగ్స్: దూసుకెళ్తున్న విండ్సర్ ఈవీ ప్రో



జేఎస్‌డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా లాంచ్ చేసిన కొత్త 'విండ్సర్ ఈవీ ప్రో' ఎలక్ట్రిక్ కారు బుకింగ్స్ ప్రారంభమైన కేవలం 24 గంటల్లో 8,000 కంటే ఎక్కువ బుకింగ్స్ పొందింది. కాగా కంపెనీ ఈ కారు ధరలను కూడా ఇప్పుడు రూ. 60000 వరకు పెంచింది. దీంతో విండ్సర్ ఈవీ ప్రో ప్రారంభ ధర రూ. 18.10 లక్షలకు (ఎక్స్ షోరూమ్) చేరింది. ఎంజీ మోటార్ ఇండియా లాంచ్ చేసిన కొత్త విండ్సర్ ఈవీ ప్రో.. ఇప్పుడు 52.9 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ కలిగి 449 కిమీ రేంజ్ అందిస్తుంది. ఇందులో ఎలక్ట్రిక్ మోటారు 136 హార్స్ పవర్, 200 Nm టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. చూడటానికి సాధారణ ఎంజీ విండ్సర్ ఈవీ ప్రో మాదిరిగా ఉన్నప్పటికీ.. ఇందులో కొన్ని అప్డేటెడ్ ఫీచర్స్ ఉన్నాయి. ఈ లేటెస్ట్ వెర్షన్ లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ADAS) కూడా పొందుతుంది. అంతే కాకుండా ఇది సెలాడాన్ బ్లూ, అరోరా సిల్వర్, గ్లేజ్ రెడ్ అనే మూడు కొత్త కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది.





ఎస్‌బీఐ, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుపై

# భారీ జరిమానా

భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) నిబంధనలు పాటించలేదనే కారణంతో ప్రముఖ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుపై జరిమానా విధించింది. ఆర్థిక క్రమశిక్షణను అమలు చేయడానికి, నిర్దేశించిన మార్గదర్శకాలకు బ్యాంకులు కట్టుబడి ఉండేలా ఈ జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. బ్యాంకుల రుణాలు, అడ్వాన్స్‌లు, అనధికార ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీల్లో కస్టమర్ ప్రొటెక్షన్‌కు సంబంధించిన అంశాలు, కరెంట్ అకౌంట్ ఖాతాలు ఓపెన్ చేయడంలో నిబంధనల ఉల్లంఘనలను గుర్తించినట్లు ఆర్‌బీఐ తెలిపింది. దాంతో ఎస్‌బీఐకి రూ.1.72 కోట్ల జరిమానా విధిస్తున్నట్లు పేర్కొంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించినందుకు రూ.1 కోటి జరిమానా విధిస్తున్నట్లు చెప్పింది. ఈ జరిమానాలు బ్యాంకింగ్ రంగంలో మరింత జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి దిద్దుబాటు చర్యగా పనిచేస్తాయని పేర్కొంది.

## బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రభావం

రెగ్యులేటరీ నిబంధనల అమలు ఆర్థిక సంస్థలపై ఆర్‌బీఐ కఠినమైన పర్యవేక్షణను ప్రతిబింబిస్తుంది. అంతర్గత నియంత్రణలను బలోపేతం చేయడానికి, కస్టమర్ రక్షణ యంత్రాంగాలను మెరుగుపరచడానికి బ్యాంకులను ప్రోత్సహిస్తుంది. ఈ చర్యలు ఇతర బ్యాంకులకు హెచ్చరికగా కూడా పనిచేస్తాయని కొందరు భావిస్తున్నారు. ఆర్‌బీఐ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని, వాటిని పాటించడంలో లోపాలను నివారించాలని కోరుతున్నారు.

# ఆఫీసుల్లో హైదరాబాద్ దూకుడు!

రియల్ ఎస్టేట్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగం కీలకమైంది. హైదరాబాద్ స్థిరాస్తికి ఐటీ బూస్ట్‌లా మారింది. ఐటీ ఉద్యోగులపై ఆధారపడి గృహ విక్రయాలు ఎంత జరుగుతాయో.. అంతకు రెట్టింపు స్థాయిలో ఐటీ సంస్థల లావాదేవీలు జరుగుతున్నాయి. గచ్చిబౌలి, మాదాపూర్ వంటి పశ్చిమాది ప్రాంతాలకే పరిమితమైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) ఆఫీస్ స్పేస్.. గ్రోత్ ఇన్ డిస్పర్షన్(గ్రిడ్) పాలసీతో నగరం నలువైపులా విస్తరించింది. ఈ పాలసీలో భాగంగా ప్రభుత్వం ఔటర్ వెంబడి ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో ఉన్న 11 పారిశ్రామిక పార్క్‌లను ఐటీ పార్క్‌లుగా మార్చింది. దీంతో పాటు కొంపల్లిలో ఐటీ టవర్, కొల్లూరులో ఐటీ పార్క్‌లను నిర్మిస్తోంది. ఫలితంగా పశ్చిమం వైపు కాకుండా ఇతర ప్రాంతాలలో కొత్తగా 3.5-4 కోట్ల చ.అ. ఐటీ ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి రానుందని ఓ సంస్థ తెలిపింది. గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్ లావాదేవీల్లో హైదరాబాద్ దూసుకువెళ్తోంది. దేశంలోని ఇతర మెట్రో నగరాల కంటే గణనీయమైన వృద్ధి రేటును నమోదు చేస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం 9.04 కోట్ల చ.అ. ఆఫీస్ స్పేస్ ఉన్న హైదరాబాద్.. ఈ ఏడాది ముగింపు నాటికి 10 కోట్ల చ.అ. మైలురాయిని దాటనుందని ఓ సంస్థ సర్వేలో

## ఆఫీసుల్లో హైదరాబాద్ దూకుడు!






తేలింది. ఆఫీస్ స్పేస్ మార్కెట్‌లో బెంగళూరు, ముంబై, ఢిల్లీ-ఎన్‌సీఆర్ తర్వాత హైదరాబాద్ నాల్గో స్థానంలో నిలిచింది. కొంతకాలంగా కొంపల్లి, బాచుపల్లి, మేడ్చల్ వంటి ఉత్తరాది ప్రాంతాలు, ఎల్బీనగర్, ఉప్పల్, పోచారం వంటి తూర్పు ప్రాంతాలలో నివాస క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. ఆయా ప్రాంతాలలోని అందుబాటు గృహాలను ఐటీ ఉద్యోగులు కొనుగోలు చేస్తున్నారు.

## గ్రిడ్ పాలసీ అమలుతో..

గ్రిడ్ పాలసీతో నగరం నలువైపులా ఐటీ విస్తరించింది. డెవలపర్లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను కూడా అమలు చేస్తోంది. మూడు సంవత్సరాల వ్యవధిలో 500 లేదా అంతకంటే ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న ఐటీ, ఐటీఈఎస్ యూనిట్లకు యాంకర్ యూనిట్ ప్రోత్సాహకాలను అందిస్తోంది. ఇందులో సంబంధిత భూమిని 50 శాతం ఐటీ, ఐటీఈఎస్ ప్రయోజనాల కోసం వినియోగించగా.. మిగిలిన సగంలో నివాస, వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించవచ్చనే వెసులుబాటు కల్పించింది. హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ మార్కెట్ అనేది కేవలం రెండు ప్రధాన కారిడార్లలోనే కేంద్రీకృతమై ఉంది. హైటెక్‌సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలు గ్రేడ్–ఏ ఆఫీస్ స్పేస్ మార్కెట్ ఇంజిన్లుగా పనిచేస్తున్నాయి. 96 శాతం స్పేస్ ఈ ప్రాంతాల నుంచే ఉంది.

## 81 శాతం వృద్ధి రేటు..

కొన్నేళ్లుగా గ్రేడ్–ఏ ఆఫీస్ స్పేస్ మార్కెట్లో మన నగరం మెరుగైన స్థానాన్ని నమోదు చేస్తోంది. 2016 నుంచి 2021 వరకు పరిశీలిస్తే.. ఏకంగా 81 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం విశేషం. దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే ఇదెంతో మెరుగైన స్థానం. మన నగరం తర్వాత రెండో స్థానంలో ఉన్న బెంగళూరు ఈ ఆరేళ్లలో 47 శాతం వృద్ధిని నమోదు చేసింది. కాగా దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లోని గ్రేడ్–ఏ ఆఫీస్ స్పేస్ మార్కెట్ విభాగంలో మన నగర భాగస్వామ్యం ఇటీవలి వరకు 12.7 శాతంగా ఉండగా.. కొత్తగా అందుబాటులోకి వచ్చిన స్పేస్‌తో 25 శాతానికి పెరిగింది.




# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# పాకిస్తాన్ దాడులు

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా



భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో.. జమ్మూకాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో పాక్ జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించారు. మృతుల కుటుంబాలకు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి 'ఒమర్ అబ్దుల్లా' ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గత నాలుగు రోజుల్లో పూంచ్, రాజౌరి, జమ్మూ, బారాముల్లా సెక్టార్లలో 19 మంది గ్రామస్తులు మరణించారు. బుధవారం పూంచ్‌లో 12 మంది పౌరులు మరణించగా.. శుక్రవారం ఉరి, పూంచ్‌లో మరో ఇద్దరు మరణించారు. శనివారం ఉదయం పాకిస్తాన్ కాల్పుల్లో ఒక సీనియర్ ప్రభుత్వ అధికారితో సహా మరో ఐదుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం నాకు చాలా బాధ కలిగించింది. మా ప్రభుత్వం మా ప్రజల కష్టాలను తగ్గించడానికి అన్ని చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయం షేర్ చేసిన పోస్ట్‌లో.. ప్రియమైన వ్యక్తిని ఎప్పటికీ భర్తీ చేయలేము. కానీ ఈ వారి కుటుంబాలకు మద్దతుగా, మా సంఘీభావానికి చిహ్నంగా, మరణించిన వారందరి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు పేర్కొంది.

# ఇకపై ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం: భారత్ హెచ్చరిక



భారత్ పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. దేశంలో ఎప్పుడైనా (భవిష్యత్తులో) ఉగ్రదాడులు జరిగినా.. వారికి మద్దతుగా నిలిచినా, దాన్ని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. చర్యకు, ప్రతిచర్య గట్టిగానే ఉంటుందని హెచ్చరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని తన నివాసంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్, త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి భద్రతా సమావేశానికి అధ్యక్షత వహించిన కొద్ది సేపటికే ఈ ప్రకటన వెలువడింది. కాగా తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు.

పాకిస్తాన్ 26 భారత స్థావరాలపై దాడి చేసినందుకు ప్రతిస్పందనగా శనివారం తెల్లవారుజామున పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక స్థావరాలపై భారతదేశం దాడులు చేసిన తరువాత ఈ సమావేశం జరిగింది. భారత్.. పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య జరుగుతున్న పరిణామాల గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియాకు వివరించారు.



వార్ జోన్.. ఈ నూతన వధూవరుల కథే

# దేశభక్తికి చిహ్నం

పాకిస్తాన్ తో యుద్ధం వేళ.. పారామిలటరీ బలగాలకు సెలవులు రద్దుకావడంతో అంతా విధుల్లోకి తిరిగి హాజరయ్యే పరిస్థితి అనివార్యమైంది. ఈ క్రమంలోనే పెళ్లైన ఓ జవాన్ విధుల్లోకి హాజరయ్యాడు. మహారాష్ట్రకు చెందిన మనోజ్ పాటిల్ మే 5వ తేదీన వివాహం చేసుకున్నాడు. అయితే పారామిలటరీ బలగాలు అంతా విధులకు హాజరు కావాలనే ఆదేశాల నేపథ్యంలో మనోజ్ పాటిల్ తిరిగి విధుల్లో చేరాడు. పెళ్లైన మూడు రోజులకే విధులకు హాజరయ్యాడు. అయితే నవ వధువు తన భర్తను దేశ రక్షణ కోసం సరిహద్దుల్లోకి పంపి అందరికీ ఆదర్శంగా నిలవగా.. ఈ నూతన వధూవరుణ కథే దేశభక్తికి చిహ్నంగా నిలిచింది. ప్రస్తుతం దీనికి సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. ఆ నవ వధువు దేశ భక్తిని అంతా కొనియాడుతున్నారు. తన సింధూరాన్ని దేశ రక్షణ కోసం పంపిన వనిత అంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.




# సైరన్ల మోత..

మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన

**ఢిల్లీ:** మీడియా ఛానెళ్లకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన జారీ చేసింది. సైరన్ల శబ్దాలు వాడొద్దంటూ సూచించింది. అలా వాడితే.. వాస్తవ సైరన్లను ప్రజలు తేలికగా తీసుకునే ప్రమాదం ఉందని పేర్కొంది. కేవలం అవగాహన కార్యక్రమాల్లోని మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. భారత్‌పాకిస్తాన్‌ల మధ్య తీవ్రస్థాయిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సంబంధించి స్థానిక, జాతీయ మీడియా విస్తృత కవరేజీ ఇస్తోంది. ఈ క్రమంలో పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను న్యూస్ కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్స్ సమయంలో మాత్రమే ప్రజలు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొంటూ అడ్వైజరీ జారీ చేసింది.

# దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం: భారత ఆర్మీ

**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ ల మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరింది. ఈరోజు(శనివారం) సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ చేశారు. అనంతరం దీన్ని భారత కూడా ధృవీకరించడంతో ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు దొరికింది. అనంతరం ఇండియన్ ఆర్మీ.. ప్రెస్ మీట్ నిర్వహించింది. ' దేశ రక్షణ కోసం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాం. ఇరు దేశాల యుద్ధంలో పాక్ ఆర్మీకి భారీ నష్టం వాటిల్లింది. పాక్ తప్పుడు కథనాలు ప్రచారం చేసింది. భారత్ ఎయిర్ బేస్ పై దాడి చేసినట్లు అసత్య ప్రచారం చేశారు. పాక్ చెప్పినట్లు.. భారత్ ఆర్మీకి ఏమీ నష్టం జరగలేదు. భారత సైన్యం.. పాక్ ఆర్మీ బేస్‌లను ధ్వంసం చేసింది. భారత్ పై కవ్వింపు చర్యలకు దిగి, పాక్ తీవ్రంగా నష్టపోయింది. ఎల్ఓసీ దగ్గర పాక్ తీవ్రంగా నష్టపోయింది. బారత్, పాక్ ల మధ్య



ఒప్పందం కుదిరింది.

**భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ**

భారత్‌పాకిస్తాన్‌ల కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా పేర్కొన్నారు. సాయంత్రం(శనివారం, మే 10) 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఈ రోజు మధ్యాహ్నం 3.35 గంటలకు పాక్ DGMO.. భారత్ DGMOకు ఫోన్ చేసి కాల్పులు విమరణ చేయాలని కోరినట్లు మిస్రీ పేర్కొన్నారు. పాకిస్తాన్ అభ్యర్థనతో.. భారత్ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు చెప్పారు. కాగా ఎల్లుండి (సోమవారం, మే 12) మధ్యాహ్నం 12 గంటలకు ఇరుదేశాల మిలటరీ జనరల్స్ మధ్య చర్చలు జరుగుతాయని ప్రకటించారు.

**ట్రంప్ పెద్దన్న పాత్ర**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్దన్న పాత్రలో ఇరు దేశాల మధ్య రాజీ కోసం ప్రయత్నించారు. కాల్పుల విరమణకు అమెరికాను పాకిస్తాన్ ఆశ్రయించడంతో ట్రంప్ మధ్యవర్తిత్వం వహించి భారత్‌తో చర్చించారు. దీనికి భారత్ కూడా అంగీకరించి మే 12వ తేదీన పాక్‌తో చర్చలకు సిద్ధమైంది.

# రీరిలీజ్‌లో జగదేక వీరుడు.. వసూళ్ల సునామీ.. ఎంతంటే?



టాలీవుడ్‌లో రీరిలీజ్ ట్రెండ్ నడుస్తోంది. స్టార్ హీరోల పాత హిట్ చిత్రాలను మళ్లీ థియేటర్స్‌లో రిలీజ్ చేస్తున్నారు. ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ఆ సినిమాలకు వెళ్లడంతో కలెక్షన్స్ కూడా భారీగా వస్తున్నాయి. అందుకే ఈ మధ్య ఈ రీరిలీజులు ఎక్కువయ్యాయి. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిన 'జగదేకవీరుడు అతిలోక సుందరి'(Jagadeka Veerudu Athiloka sundari) మళ్లీ థియేటర్‌లో విడుదలైంది.

ఈ సినిమా 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న 2D,3D ఫార్మాట్లలో రీరిలీజ్ చేశారు. దీనికోసం వైజయంతీ నిర్మాణ సంస్థ దాదాపు రూ. 8 కోట్లవరకు ఖర్చు చేశారు. ఇదంతా అభిమానుల కోసమేచేస్తున్నట్లుగా ప్రకటించారు. వారి అంచనాలకు తగ్గట్టే చిరంజీవి ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ఈ సినిమాను వీక్షించారు. దీంతో ఒక్క రోజులోనే దాదాపు రూ.1.75 కోట్లు వసూళ్లను రాబట్టినట్లు మేకర్స్ వెల్లడించారు. వీకెండ్‌లో కలెక్షన్స్ భారీగా పెరిగే అవకాశం ఉంది. తమ అభిమాన హీరో సినిమా రీరిలీజ్‌కి ఈ స్థాయి కలెక్షన్స్ రావడం పట్ల మెగా ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక జగదేకవీరుడు అతిలోక సుందరి సినిమా విషయానికొస్తే.. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన ఈ ఐకానిక్ సోషియోఫాంటసీ చిత్రం 1990 మే 9న రిలీజై సంచలనం సృష్టించింది. ఇందులో మెగాస్టార్ చిరంజీవి టూరిస్ట్ గైడ్‌గా, లెజెండరీ శ్రీదేవి ఇంద్రజ పాత్రను పోషించారు. ఈ చిత్రంలో అమ్రిష్ పూరి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామి రెడ్డి, బేబీ షాలిని, బేబీ షామిలీ వంటి వారు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. ఆ కాలంలో అత్యంత ఖరీదైన భారతీయ చిత్రంగా నిర్మాత సి. అశ్విని దత్ తన ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ బ్యానర్ మీద నిర్మించారు.'మాస్ట్రో' ఇళయరాజా అయితే ఎవర్ గ్రీన్ సంగీతాన్ని, పాటల్ని అందించారు. ఈ చిత్రంలోని పాటలు నేటికీ తెలుగు ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటాయి.



## బద్మాషులు వచ్చేస్తున్నారు

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'బద్మాషులు'. శంకర్ చేగూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్‌పై బి. బాలకృష్ణ, సి. రామ శంకర్ నిర్మించారు.సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు ప్రేక్షకుల నుండి సానుకూల స్పందన లభించింది. గ్రామీణ నేపథ్యంలో సహజమైన హాస్యంతో, ఆకట్టుకునే కథనంతో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది. దర్శకుడు శంకర్ చేగూరి రిఫ్రెషింగ్ టేకింగ్‌తో, రెండు గంటల పాటు నవ్వులు పూయించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పాత్రలు సహజంగా, స్థానికతను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులకు 'మన ఊరి కథ' అనే భావనను కలిగించనున్నాయి.

## ఇది వేడుకలకు సమయం కాదు: కమల్‌హాసన్



కమల్‌హాసన్ హీరోగా నటించిన 'థగ్ లైఫ్' సినిమా ఆడియో విడుదల వేడుక వాయిదా పడింది. మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యా లక్ష్మి, జోజు జార్జ్ తదితరులు ఇతర ప్రధానపాత్రలు పోషించారు. కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్. మహేంద్రన్, శివ అనంత్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 5నపాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. తెలుగులో శ్రేష్ఠ్ మూవీస్ రిలీజ్ చేస్తోంది. ఈ నెల 16న 'థగ్ లైఫ్' ఆడియో విడుదల వేడుకని ఘనంగా నిర్వహించాలని చిత్రయూనిట్ ప్లాన్ చేసింది. అయితే ప్రస్తుతం భారత్ -పాకిస్తాన్ సరిహద్దుల్లో ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఈ వేడుక వాయిదా వేసినట్లు చిత్రబృందం తెలియజేసింది. ఈ మేరకు 'ఆర్ట్ కెన్ వెయిట్ -ఇండియా కమ్స్ ఫస్ట్' అంటూ కమల్‌హాసన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ''మన దేశ సరిహద్దుల్లో చోటు చేసుకున్న పరిణామాలు, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 16న నిర్వహించాల్సిన 'థగ్ లైఫ్' ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నాం. మన దేశాన్ని రక్షించడంలో మన సైనికులు అప్రతిహత ధైర్యంతో ముందుండిపోరాడుతున్న వేళ వేడుకలకు సమయం కాదని భావిస్తున్నాం. ఇది సంఘీభావానికి సమయం అని నమ్ముతున్నాను. ఈ సమయంలో మన దేశాన్ని కాపాడుతూ అప్రమత్తంగా ఉన్న మన సైనికుల గురించి మనం ఆలోచించాలి. పౌరులుగా మనం సంయమనంతో, సంఘీభావంతో స్పందించాలి. ఆడియో రిలీజ్ కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం'' అని కమల్‌హాసన్ పేర్కొన్నారు.

# ఇది మా దేశం.. మా బాధ్యత.. ఎవరూ ప్రశ్నించకండి: రష్మిక




ఆపరేషన్ సిందూర్‌పై పాన్ ఇండియా హీరోయిన్ రష్మిక మందన్న రియాక్ట్ అయ్యారు. ఈమేరకు సోషల్‌మీడియాలో ఒక పోస్ట్ చేశారు. 'ఉగ్రవాదం నుంచి తనను తాను రక్షించుకునే హక్కును కూడా కొందరు తప్పుపడుతున్నారని, దానిని యుద్ధ దాహమంటూ తప్పుగా అర్థం చేసుకోకూడదని ఆమె అన్నారు. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ఎవరూ ప్రశ్నించొద్దని రష్మిక (Rashmika) కోరారు.

"ఉగ్రవాదం నుంచి రక్షణ కోసం చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్ధతిచ్చే వారు యుద్ధోన్మాదులు కాదు. వారందరూ దేశ భద్రత, న్యాయం విలువైనవిగా భావించే పౌరులు. మేము శాంతిని కోరుకుంటాం.., అలా అని మాకు తలపెట్టిన హానిని అంగీకరించడానికి సిద్ధంగా ఎంతమాత్రం లేము. రెచ్చగొట్టే దురాక్రమణకు, ఆత్మ రక్షణకు మధ్య లోతైన నైతిక వ్యత్యాసం ఉంది. కుట్రలు పన్ని ఉద్దేశపూర్వకంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు దానికి ప్రతీకారం తీర్చుకోవడం మా దేశ బాధ్యతే అవుతుంది. అది ఎంతమాత్రం అవకాశం కాదు. శాంతిని కోరుకోవడం అంటే మౌనంగా హానిని అంగీకరించడం కాదు. మాకు జరిగిన అన్యాయాన్ని బదులు తీర్చుకుంటున్న దేశాన్ని ఎవరూ ప్రశ్నించొద్దు.. మీకు చేతనైతే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండి. మా దేశ సరిహద్దుల మీదుగా ఉగ్రవాదులను పంపుతున్న దేశాన్ని ప్రశ్నించండి.' అని రష్మిక రాసుకొచ్చారు.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# సోషల్ మీడియాలోనే రిటైర్మెంట్.. రోహిత్‌ను ఇలాగే పంపిస్తారా?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు రోహిత్ తన నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించి అందరికి షాకిచ్చాడు. అయితే భారత జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మను ముందే తొలిగించాలని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా రోహిత్ లాంటి అద్భుతమైన కెప్టెన్ సోషల్ మీడియాలో రిటైర్మెంట్ ప్రకటించడం పట్ల భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. రోహిత్‌కు సరైన వీడ్కోలు లభించలేదని తివారీ అభిప్రాయపడ్డాడు.

"రోహిత్ శర్మ అద్భుతమైన కెప్టెన్. కెప్టెన్‌గా అతడి ట్రాక్ రికార్డు చాలా బాగుంది. అతడి సారథ్యంలో భారత్ 12 టెస్టుల్లో విజయం, మూడు మ్యాచ్‌లను డ్రాగా ముగించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా చేర్చాడు. అటువంటి కెప్టెన్‌కు సరైన వీడ్కోలు లభించలేదు. రోహిత్ శర్మ సోషల్ మీడియాలో కాకుండా మైదానంలో మ్యాచ్ ఆడిన తర్వాత రిటైర్ అయి ఉంటే బాగుండేది. అది అతడికి సరైన వీడ్కోలు అయి ఉండేది. కానీ రోహిత్ విషయంలో అది జరగలేదని" పరోక్షంగా బీసీసీఐపై తివారీ మండిపడ్డాడు. రోహిత్ తన టెస్ట్ కెరీర్‌లో 67 మ్యాచ్‌లు ఆడి 40.57 సగటుతో 4,301 పరుగులు సాధించారు. ఇందులో 12 సెంచరీలు ఉన్నాయి. 2019లో దక్షిణాఫ్రికాపై సాధించిన 212 పరుగులు అత్యధిక వ్యక్తిగత స్కోరు. కెప్టెన్‌గా 24 టెస్టులకు నాయకత్వం వహించి, 12 విజయాలు, 9 ఓటములు, 3 డ్రాలు నమోదు చేశాడు.

# టీమిండియాకు కొత్త టెస్టు కెప్టెన్ వచ్చేస్తున్నాడు.. ఎప్పుడంటే?



ఐపీఎల్ 2025 సీజన్ నిరావధికంగా వాయిదా పడడంతో భారత జట్టు ఇక ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు సన్నద్ధం కానుంది. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా వెళ్లనుంది. ఈ పర్యటనలో భాగంగా ఆతిథ్య జట్టు భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ టెస్టు సిరీస్ కోసం భారత జట్టు ప్రకటనకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ ముహోర్తం ఖారారు చేసింది. క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం.. మే 23న బీసీసీఐ విలేకరుల సమావేశం నిర్వహించి, ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే జట్టుతో పాటు భారత టెస్ట్ కెప్టెన్‌ను కూడా ప్రకటించనున్నట్లు సమాచారం. రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడంతో కొత్త కెప్టెన్ ఎంపిక ఇప్పుడు అనివార్యమైంది. తొలుత ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టును మే 20న ప్రకటిస్తామని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా పేర్కొన్నారు. కానీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావలనుకుంటున్నట్లు బీసీసీఐకి చెప్పడంతో జట్టు ప్రకటనను రెండు రోజుల పాటు వాయిదా వేసినట్లు వినికిడి. కోహ్లిని తన నిర్ణయాన్ని మార్చుకోవాలని బీసీసీఐ సూచించినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. మరి కోహ్లి యూటర్న్ తీసుకుంటాడా? లేదా అన్నది మరో కొన్ని రోజుల్లో తేలిపోనుంది. ఇక భారత టెస్టు కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్ ముందుంజలో ఉన్నాడు. ప్రస్తుతం టీమిండియా టెస్టు వైస్ కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతడికి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించకూడదని బీసీసీఐ భావిస్తుందంట. దాదాపు శుబ్‌మన్ గిల్ పేరును బీసీసీఐ ఖారారు చేసినట్లు వినికిడి.

## క్రికెట్ చరిత్రలో తొలిసారి.. ఒకే ఇన్నింగ్స్‌లో 10 మంది రిటైర్డ్ ఔట్



అంతర్జాతీయ క్రికెట్ అయినా, దేశవాళీ క్రికెట్ అయినా ప్లేయర్ 'రిటైర్డ్ ఔట్' అనేది చాలా అరుదుగా చూస్తూ ఉంటాము. కానీ ఓ మ్యాచ్‌లో మొత్తం పది మంది బ్యాటర్లు 'రిటైర్డ్ ఔట్ రూపంలో పెవిలియన్‌కు చేరారు. అవును మీరు విన్నది నిజమే. అసలు విషయం తెలియాలంటే ఈ కథనం పూర్తిగా చదవాల్సిందే. మహిళల టీ20 ప్రపంచకప్2025లో భాగంగా బ్యాంకాక్ వేదికగా శనివారం యూఏఈ, ఖతార్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన యూఏఈ మహిళల జట్టు 16 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా 192 పరుగులు చేశారు. ఇక్కడే యూఏఈ క్రికెట్ టీమ్ సంచలన నిర్ణయం తీసుకుంది. బ్యాంకాక్‌లో వర్షం పడే అవకాశం ఉన్నందున యూఏఈ తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేయాలని నిర్ణయించుకుంది. కానీ టీ20ల్లో డిక్లరేషన్ రూల్ లేకపోవడంతో, యూఏఈ మెనెజ్‌మెంట్ తమ బ్యాటర్లందరిని మైదానంలోకి పిలిచి రిటైర్డ్ ఔట్ చేయాలని నిర్ణయించుకుంది. దీంతో క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా మొత్తం పది మంది బ్యాటర్లు రిటైర్డ్ ఔటయ్యారు. ఈ మ్యాచ్‌కు సంబంధించిన స్కోర్ కార్డు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న యుఏఈ కెప్టెన్, మేనేజ్‌మెంట్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురుస్తున్నారు. అనంతరం 193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఖతార్ కేవలం 29 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఖతార్‌పై 163 పరుగల తేడాతో యూఏఈ విజయం సాధించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com